విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, ఫిబ్రవరి 2025

పేదలకు ఇళ్ల స్థలాలపై సీపీఐ విస్తృత పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇళ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాలలో ఫిబ్రవరి 6వ తారీఖున చలో ఎమ్మార్వో కార్యాలయంలో భాగంగా సీపీఐ నాయకులు పట్టణంలో విస్త్రతంగా పర్యటిస్తున్నారు. గత 3 రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణంలో విస్తృతంగా పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. వారి నుండి దరఖాస్తులు తీసుకొని ఫిబ్రవరి 6న పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం అప్లికేషన్స్ పూరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, మహిళా సంఘం నాయకులు, సీపీఐనాయకులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

నంద్యాల అర్బన్ : పట్టణాల్లో నివసిస్తున్న నిరుపేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో మేరకు శుక్రవారం నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని దరఖాస్తులను భర్తీ చేయించారు. నంద్యాల విశ్వ నగర్ కాలనీలో వీధిలో ఇంటి స్థలం సంబంధించిన దరఖాస్తులను సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహిళా సంఘం జిల్లా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి సుశీలమ్మ, మున్ని మరియు ఏఐటీయూసీ నాయకులు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని దరఖాస్తులు భర్తీ చేయించి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొని అర్జీలను అందజేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఏపీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి తెలిపారు.

నందమూరి నగర్‌లో...

నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని నందమూరి నగర్‌లోని మారెమ్మ గుడి వీధిలో ఇంటి స్థలాలకు సంబంధించిన దరఖాస్తులను సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి.గోకారి, శాఖ కార్యదర్శి హుసేన్‌సా, సురేంద్ర, రాజు దరఖాస్తులను స్వీకరించారు.

నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర - బేతంచర్ల : గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను,ప్రభుత్వ ఐటీఐ కళాశాలను,ఎంఎస్ఎంఈ సెంటర్ హెచ్.కొట్టాల గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న వాల్మీకి భవనాన్ని పరిశీలించి పెండింగ్ పనులపై ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,డిఈ ప్రసాద్ రెడ్డి,ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలోగురుకుల పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థులకు త్రాగునీరు, టాయ్ లెట్స్ సమస్య ఉందని చెప్పడంతో వాటిని పరిష్కరిం చామని సుమరు 148 టాయ్ లెట్స్ పూర్తి అయినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం పాఠశాలలో విద్యుత్ వోల్టేజ్ సమస్య ఉందని చెప్పడంతో విద్యుత్ ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. పది, ఇంటర్మీడియట్ చదువుతున్న వెనుకబడిన విద్యార్థులపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఫిబ్రవరి చివరి నాటికి గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అవుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాల నిర్మాణంపై ప్రభుత్వానికి నివేదిక అందించామని అన్నారు.ఐటీఐ కళాశాల,వాల్మీక భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసే పనిలో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈ మధు,ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, పాల్గొన్నారు.

పశు గణాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

విశాలాంధ్ర - వెలుగోడు : పశుగణాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేయుత అందిస్తున్నాదని నంద్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ తెలిపారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు వినియోగించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, ఆ శిబిరంలో పశువులకు గర్భకోశ చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు వేసి మందులను ఉచితంగా అందజేశారు. అలాగే లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి సుమారు 46 లేగ దూడలను ప్రదర్శించారు. 30 36 మంది లేగ దూడలకు వారికి సంబంధించిన యజమానులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతము రామకృష్ణారెడ్డి, రేగడ గూడూరు పశువైద్యాధికారి జ్యోత్స్న, మోత్కూరు పశువైద్యాధికారి కిషోర్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సలీమ్,రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీ వాసవి జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పోలిశెట్టి శుక్రవారం స్టడీ మెటీరియల్ వితరణగా పంపిణీ చేసారు. స్థానిక పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో హెచ్ఎం ఐడికే శాస్త్రి, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, మహబూబ్‌భాష, సుబ్రమాణ్యం తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని స్థానిక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ న్యాక్ బీ ప్లస్ గ్రేడ్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. సునీత తెలిపారు. శుక్రవారం డిగ్రీ కళాశాల సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాక్ ప్రకటించిన బీప్లస్ గ్రేడ్ సీల్డ్ కవర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008లో సిగ్రేడింగ్ న్యాక్ గుర్తింపు పొందిన ఈ కళాశాల 2015లో బీ ప్లస్ గ్రేడ్ సాధించింది. తాజాగా 2024-2025 ఏడాదికి గాను బీ ప్లస్ గ్రేడ్ సాధించిందని తెలిపారు. కళాశాల విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. జనవరి 23న న్యాక్ బృందం కళాశాలలో పర్యటించారని పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు ఐక్యూ సీఏ కో ఆర్డినేటర్ డా.బి.పరిమళా దేవి, అన్వర్ హుస్సేన్, గోవింద రాజులు, ఝాన్సీ రాణి, అమరావతి, రంగముని, భాస్కర్, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ (యుపీఎస్) నందు ఏఎస్ఐగా బాబా ఫక్రుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా పని చేస్తున్న బాబా ఫక్రుద్దీన్ ను పోలీస్ ఉన్నతాధికారులు కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్‌లో బాబా కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించడంతో ఆయన అందరికీ సుపరిచితులుగా ఉన్నారు. సిఐ రమేష్ బాబును కలిసి ఆయన విధుల్లో చేరారు.

ఉచిత పశువైద్య శిబిరం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించినట్లు పశు వైద్య అధికారి కృష్ణకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా కంప మల్ల గ్రామంలో పశువులకు, జీవాలకు, గొర్రెలకు వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ, నట్ట నివారణ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

మేము సిద్ధం.. మీరు సిద్ధమా..!

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కొందరు వైకాపా వాళ్లు మాట్లాడిన మాటలపై శనివారం డిబేట్ కి మేము సిద్ధమని దమ్ముంటే మీరు రెడీగా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సవాలు విసిరారు.. స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపిస్తున్న వారు వాటిని ఆధారాలతో సహా నిరూపించాలన్నారు. మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధమని తాలుకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డికి సవాలు విసిరారు. వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వం రావడంతో ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా వైకాపా నాయకులకు అవగాహన లేదని, వైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నామని, ముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు.వైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడ్డారని, ఒక అబద్ధాన్ని పదే పదె చెప్పినా అది అబద్దమే అవుతుంది తప్ప నిజం అవ్వదన్నారు.

అర్హతను మరిచి మాట్లాడితే ఊరుకోమని, తెలుగుదేశం పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారన్నారు. లోకేష్ గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగిందని, యువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగాలు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారన్నారు.విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారు. వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా లేదని విమర్శించారు. లోకేష్ చేసిన యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారని, అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షానికి కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, జనసేన సమన్వయకర్త మైలేరు మల్లయ్య, కౌన్సిలర్ హుసేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం వైయస్ఆర్ నగర్ 38వ వార్డు నందు ముమ్మరంగా డ్రైనేజి పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ ఆదేశాలతో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ఇటీవల డ్రైనేజి పనిని భూమి పూజ చేశారు. భూమి పూజ చేసిన వారం రోజుల్లోనే వేగంగా డ్రైనేజి పనిని ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు,డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.

ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు డ్రైనేజి పనులని దగ్గర ఉండి పరిశీలించారు. న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అద్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

జగన్ ఆర్థో హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలో జగన్ ఆర్థో హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ ఆర్థో ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రి యాజమాన్యం సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కీలకమైన ఆర్థోపెడిక్ సర్జరీలకు మెరుగైన చికిత్స కోసం, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నంద్యాల జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ ఆసుపత్రి పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అత్యంత ఖరీదైన ఆర్థోపెడిక్ వైద్య సేవలను తక్కువ ధరలో నంద్యాల ప్రజలకు అందిస్తున్న యువ డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్పత్రి నిర్వాహకులు జగన్మోహన్ రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి : ఫిబ్రవరి 2న వసంత పంచమి సందర్భంగా శ్రీ కొలనుభారతీ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని శివపురం గ్రామ శివారు ప్రాంతంలో నల్లమల అభయారణ్య ప్రాంతంలో వసంత పంచమిని పురస్కరించుకుని అక్కడ చేపట్టిన ఏర్పాట్లను ఆర్డీఓ శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. ఏపీలో ఏకైక సరస్వతీ క్షేత్రం కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందన్నారు. అందువల్ల భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకించిన మంచి నీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, చలువ పందిళ్లు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే భక్తుల దృష్ట్యా ఎలాంటి పారిశుధ్య లోపం లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తా చెదారంతో పాటు ఇతర వస్తువులు ఆలయ పరిసర ప్రాంతాల్లో లేకుండా చూడాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రహదారి వెంట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహసిల్దార్ ఉమారాణి డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ పి ఆర్ ఏ ఈ మదిలేటి ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య పలు శాఖల అధికారులు ఆలయ సిబ్బంది అర్చకులు ఉన్నారు.

సృజనాత్మకత అద్భుతాలు సృష్టించేందుకే కలయిక

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : సృజనాత్మకత యొక్క అద్భుత మైన కలయికను సృష్టించడానికి తమ అత్యంత గొప్ప ఎడిషన్ ను తాజా ఫ్యాషన్ టూర్ పేరిట ఎఫ్.డి.సి.ఐ.తో కలసి బ్లెండర్ ప్రైడ్ మరో ముందడుగు వేసిందని చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మొహీంద్ర తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్.డి.సి.ఐ.తో కలిసి ప్రతి డిజైనర్, సెలబ్రిటీని తాము లోహరహితమైన రాజ్యాన్ని తయారు చేస్తామని సృజనాత్మ కత యొక్క అద్భుతమైన కలయికను సృష్టించడానికి అనుభవం కలిసిపోతుందన్నారు. ఇందులో ప్రపంచ ఫ్యాషన్ దిగ్గజాలు అను భవాల ద్వారా ప్రేరణ పొందిన యువ వినియోగదారులకు పేరెన్నిక గల వాటిపై

ఆచార్యానికి గురి చేసే కొత్త నగరాలను తమ మార్గాన్ని వ్యాప్తి చేస్తుందని అన్నారు. ఇందుకు "ద వన్ అండ్ ఓన్లీ" మార్గంగా మారడానికి మా కళను సహకారం చేసుకునే దిశలో మరొక సాహసోపేతమైన చర్యను సూచి స్తుందని చెప్పారు. చండీ ఘర్, గౌహతి, వైజాగ్ వంటి పట్టణ నగరాలకు తమ ఆకర్షనీయమైన ప్రపంచాన్ని తీసుకెళ్తూ తమ పర్యటన ప్రతి గమ్యాన్ని ఫ్యాషన్ భవిష్యత్తుకు అంతిమ ప్రమాణాన్ని నిర్దేశించే ఒక కొత్త మైలురాయిగా మారుస్తుందన్నారు. రెండు శక్తివంతమైన కేంద్రాలు ఒకేచోటకు తీసుకువచ్చి ఫ్యాషన్ టూర్‌తో అనుసం ధానం చెంది నందుకు తమకెంతో ఉల్లాసంగా ఉందని ఎఫ్.డి.సి.ఐ. చైర్మన్ సునీల్ సేథి పేర్కొన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మానిబద్ధతను పెంచేందుకు దోహద పడుతుందన్నారు. అంతర్జా తీయ ఫ్యాషన్ యొక్క నిరంతరం అభివృద్ధి చెందు తున్న పోకడలను గ్రహించి ప్రభావిత పరిచే కొత్త ఎడిషన్‌ను తాము సృష్టిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్ష కులను ఆకర్షిస్తామని సునీల్ సేథి స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడావసతులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంధ్యాల జిల్లా ఆళ్లగడ్డలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడావసతులు ఏర్పాటు చేసేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమిష్టి కృషితో చర్యలు చేపడతామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని క్రీడావికాస కేంద్రం, భూమా నాగిరెడ్డి ఇండోర్ స్టేడియం, వైఎస్సార్ ఇండోర్ స్టేడియాలను ఎమ్మెల్యే అఖిలప్రియతో కలిసి ఆయన సందర్శించారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం, భూమా నాగిరెడ్డి ఇండోర్ స్టేడియాలను ఆయన పరిశీలించారు. మరమ్మతులకు గురైన నాగిరెడ్డి ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన అనంతరం మరమ్మతుల నిర్వహణకు డీఎస్ఏ అధికారులు చర్యలు చేపట్టాలని, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మరమ్మతులకు అంచనాలను రూపొందించి ప్రతిపాదించాలని ఆదేశించారు. అలాగే 2018లో రూ.2కోట్ల వ్యయంతో ప్రారంభించి నిలిచిపోయిన క్రీడావికాస కేంద్రం ప్రాంగణాన్ని పరిశీలించి క్రీడావికాసకేంద్రం పునర్నిర్మాణ పనులకు అంచనాలను రూపొందించాలని, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే నిర్మాణపనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో క్రీడలను అభివృద్ధి చేయాలని, నియోజకవర్గంలో క్రీడావసతుల ఏర్పాటుకు శాప్ చర్యలు చేపట్టాలని కోరారు. ఆళ్లగడ్డ నియోజకవర్గానికి విచ్చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను నియోజకవర్గంలోని పలువురు క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిసి తాము సాధించిన విజయాలను వారికి వివరించారు. సందర్భంగా వారిరువురూ క్రీడాకారులను అభినందించి ప్రోత్సహించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఇంటిలో గ్యాస్ సిలిం డర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీ లించి అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న భాదితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, గోవిందరెడ్డి, శివారెడ్డి, పిపి మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ శివనాగిరెడ్డి, సుబ్బన్న, మల్లేశ్వర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామానికి చెందిన పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా సంస్థ చైర్మన్,ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అనుచరుడు సాయిబాబాలపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. అదే గ్రామానికి చెందిన భాచం ప్రతాప్ రెడ్డిని హత్య చేయడానికి ఇరువురు ప్రయత్నించారని తెలిపారు. ప్రతాపరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని వారి ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - మహానంది : ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి సామెల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పలుదఫాలుగా నిరసనలు ఆందోళనలు చేసిన స్పందించని రెవెన్యూ అధికారులు బుక్కాపురం గ్రామం సమీపాన ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బుక్కాపురం గ్రామ ప్రజలతో సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలకోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో భక్తుల సే శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు గత 22 రోజుల నుంచి సమర్పించిన కానుకలను శుక్రవారం సీసీ కెమెరాలు నడుమ సెక్యూరిటీ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో లెక్కించారు. ఈ లెక్కింపులో స్వామి అమ్మవార్లకు 2,59,66,400 రూపాయల నగదు 64 గ్రాముల 200 మిల్లి గ్రాముల బంగారు3 కేజీల170 గ్రాముల వెండి వీటితోపాటు వివిధ దేశాల విదేశీ కరెన్సీ స్వామి అమ్మవార్లకు రాబడిగా లభించాయి.

రిజిస్ట్రేషన్‌లకు మిశ్రమ స్పందన

విశాలాంధ్ర- బనగానపల్లె : బనగానపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు మిశ్రమ స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి రిజిస్ట్రేషన్ ఖర్చులు 15నుండి 20 శాతం పెంచుతున్న నేపథ్యంలో గత మూడు రోజుల నుంచి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రిజిస్ట్రేషన్ కొరకు జనంతో కిక్కిరిసిపోయాయి. కొన్నిచోట్ల రాత్రి అయినప్పటికీ కూడా రిజిస్ట్రేషన్ జరిగాయి. కానీ మండల వ్యాప్తంగా ప్రజలు పెద్దగా ఆసక్తి చూప లేదని చెప్ప వచ్చు. సబ్ రిజిస్టర్ శ్రీనివాస్‌లు సంప్రదించగా శుక్రవారం నాడు 26 రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో 10-15 రిజిస్ట్రేషన్‌లు జరిగేవి తెలిపారు.

రాష్ట్ర క్రీడా శాప్ చైర్మన్‌ని కలసిన పీఈటీ పుల్లయ్య

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ప్రవేట్ పీఈటి

పుల్లయ్య మాట్లాడుతూ జనవరి 31న రాష్ట్ర క్రీడా శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ, నంద్యాల, ఆత్మకూరు, కెవికె స్టేడియాలను సందర్శించడంతో అనిమిని రవి నాయుడును మర్యాదపూర్వకంగా ప్రవేట్ పిఈటీ పుల్లయ్య కలిసి శాలువా పూలమాల బొకేతో ప్రవేట్ పిఈటి పుల్లయ్య ఘనంగా అనిమిసత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్ర క్రీడా శాప్ చైర్మన్ అనీమినీ రవి నాయుడు క్రీడల పట్ల విశ్లేషించారని పీఈటీ పుల్లయ్య తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, ఫిబ్రవరి 2025

కౌన్సిలర్‌గా రాజీనామా చేసి.. గెలిచి మాట్లాడండి

● బీజేపీ మద్దతు కౌన్సిలర్‌కు వైసీపీ కౌన్సిలర్ క్షమాపణ

విశాలాంధ్ర - ఆదోని: ఫ్యాన్ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్లు అధికారం పోయిన వెంటనే బీజేపీలోకి చేరిన కౌన్సిలర్లు వెంటనే పార్టీకి, కౌన్సిలర్ పదవీకి రాజీనామా చేసి, గెలిచి చూపించాలని 5వ వార్డు కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ ఉస్మాన్‌బాషలు సవాల్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 36 అంశాల అజెండా, టేబుల్ అజెండాపై సమావేశం జరిగింది. పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పని చేస్తున్న వీరారెడ్డి ఉద్యోగంలోకి చేరి రెండేళ్లు అయినప్పటికి ఒక్క రోజు కూడ పనికి పోకుండ బదిలీ వర్కర్ పెట్టుకొని జీతం తీసుకుంటున్నాడని చైర్‌పర్సన్ శాంత మున్సిపల్ కమీషనర్‌ను ప్రశ్నించారు. పట్టణంలో లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ బదిలీ వర్కర్లకు రూ.5వేలు జీతాలు ఇస్తూ పని చేయకుండా జీతాలు తీసుకుంటున్న వర్కర్ల పూర్తి వివరాలు తెలుపాలని కౌన్సిలర్ చలపతి అధికారులను ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా 37వ వార్డుకు సంబంధించిన పనులను ఎందుకు కౌన్సిల్‌లో ఆమోదం తెలుపడం లేదని, మా వార్డు ప్రజలు ట్యాక్సులు చెల్లించడం లేదా మా వార్డుపై కక్ష సాధింపు చేస్తున్నారా అంటూ బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ లలితమ్మ చైర్‌పర్సన్‌ను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు తీసుకోరాలేదని, బీజేపీ మున్సిపాలిటీ కోసం రూ.10.16 కోట్లు మంజూరు చేసిందని కౌన్సిలర్ లలితమ్మ అన్నారు. ఫ్యాన్ సింబల్‌తో గెలిచి తమ స్వలాభం కోసం పార్టీ మారి, నేడు మాజీ ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేదే లేదని వైసీపీ మహిళా కౌన్సిలర్లు లోకేశ్వరి, ఇందు, సయ్యదాన్‌బి, ప్రతిభ స్పందించి కౌన్సిలర్ లలితమ్మకు సమాధానమివ్వడంతో వాదోప వాదాలు జరిగాయి. ఆదోనిలో జరుగుతున్న భూ అక్రమాలతో ప్రజలు భయ భ్రాంతులకు గురి అవుతున్నారని, దోషులను శిక్షించమని, మీ ఎమ్మెల్యేకి చెప్పండని, మీ నాయకుడి మెప్పు కోసం మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో అత్యధికంగా పనులు జరిగాయని, అన్ని వార్డుల అభివృద్ధే ధ్యేయంగా వైకాపా పని చేస్తోందని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి అన్నారు. చెత్త సేకరణ తోపుడు బండ్లు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని 41వ వార్డు కౌన్సిలర్ ఇందు అధికారులను కోరగా కౌన్సిలర్లు ఆమోదిస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమీషనర్ కృష్ణ సమాధానమివ్వగా కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అంశాన్ని వాయిదా వేయడంతో బీజేపీ మద్దతుదారు కౌన్సిలర్ లలితమ్మ వైకాపా కౌన్సిలర్లను ప్రశ్నించగా మీ ఎమ్మెల్యే, మన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ మంచోడు కాదని, డబ్బులిస్తే పారిపోతాడని కౌన్సిల్‌లో చెప్పారు కదా ఆయన వచ్చి కాంట్రాక్టర్ మంచోడే అన్నప్పుడు ఆ అంశాన్ని మేము ఆమోదిస్తామని కౌన్సిలర్ బాలాజీ అన్నారు. సమావేశంలో ప్రతి దానికి అడ్డుగా మాట్లాడుతున్న కౌన్సిలర్ లలితమ్మను సస్పెండ్ చేయాలని వైస్‌చైర్మన్ అనడంతో బీజేపీ మద్దతు కౌన్సిలర్లు కౌన్సిల్‌లో నేలపై కూర్చోని మాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయగా వైకాపా కౌన్సిలర్ వారికి క్షమాపణ చెప్పడం జరిగింది. 38 అంశాల్లో 7 అంశాలను వాయిదా వేశారు. ఈ సమావేశంలో ఎంఈ ఇంతియాజ్‌అలి, ఏసీపీ కృష్ణసింగ్, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డీఈ చలపతి, టీపీఓ బాలమద్దయ్య, ఏఈ జనార్దన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం.. ఆలోచన విధానాన్ని విరమించుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్లమెంటులో పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మిగనూరు సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించడం ఈ సమావేశానికి తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సీపీఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్నలు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని చూస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వ ఆలోచనలు విరమించుకొని, 44 కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధి,వైద్య, ఆరోగ్య, విద్యా రంగాలకు 2020- 26 బడ్జెట్ కేటాయింపులు పెంచాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బజారి, నరసింహులు, వెంకటేష్, రాజు, సుంకన్న, పట్టణంలో ఉన్న ఏఐటీయూసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ ఏఐటీయూసీ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వీరేష్, గౌరవాధ్యక్షులుగా దాదావలి, అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఈరన్న, శివ రంగస్వామి, కార్యదర్శిగా విజయేంద్ర, సహాయ కార్యదర్శులుగా వీరాంజనేయులు, లోకేష్, అమృత, సుంకన్న, కోశాధికారిగా నరసింహ గౌడ్, వీరితోపాటు 33 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు.

రాజకీయ ప్రమేయం లేకుండా రేషన్ షాపులివ్వాలి

విశాలాంధ్ర- ఆదోని క్రైం: రాత పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులను రాజకీయ ప్రమేయం లేకుండా రేషన్‌షాపులు కేటాయించాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బసాపురం లింగప్ప, అంజిత్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారి రాఘవేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూటమి నాయకులు రేషన్‌షాపుల వాటాల కోసం గొడవకు దిగడం, అధికారులతో వాగ్వాదానికి దిగారని, కావున షాపుల కేటాయింపులో రాజకీయ జోక్యం లేకుండా సబ్ కలెక్టర్ పారదర్శకంగా అర్హత సాధించిన వారికే షాపులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు రమేష్, లింగప్ప, శేఖర్, బాష పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

విశాలాంధ్ర - కల్లూరు: దేశం అభివృద్ధి వైపు నడపడంలో యువత పాత్ర ఎంతో కీలకమని కేవీ సుబ్బారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర కర్నూలు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ 2047 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థి యువత పోటీ తత్వంతో మెలగాలని, వికసిత్ భారత దిశగా దేశం ఎంతో వేగంగా అభివృద్ధి వైపు పరుగులు తీయటంలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర సమన్వయకర్త రాహుల్ గిరి రెడ్డి మాట్లాడుతూ యువతీ, యువకులు లక్ష్యం నిర్వహించుకొని ప్రయాణం చేయాలని ఆయన తెలిపారు. బీజేపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సాయి ప్రదీప్ మాట్లాడుతూ గౌరవ ప్రధాని నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగ వేగంగా అడుగులు, వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, జాగృతి యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ నాగేష్ జీవీ బద్రి సభ్యులు లక్ష్మన్న, వీరేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కందుల కొనుగోలు ప్రారంభం

విశాలాంధ్ర - సి.బెళగల్: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ కందుల కొనుగోలు ప్రారంభ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుల కొనుగోలు అధికారి బి.వీరయ్య, మండల ఉద్యానవనాధికారి మదన్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసి పండించినటువంటి కందులను ప్రభుత్వము క్వింటాం కందులు రూ.7550 ప్రకారం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కందుల కొనుగోలు అధికారి బి.వీరయ్య, మండల ఉద్యానవన అధికారి మదన్మోహన్ గౌడ్ నాయకులు ధనుంజయ, మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు బెంచ్ ప్రకటనపై హర్షం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రాయలసీమ ప్రాంతంలో ముఖద్వారం అయినా కర్నూలులో హైకోర్టు బెంచ్ పూర్తిగా ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిజే ఆధ్వర్యంలో కమిటీ ద్వారా కలెక్టర్‌కు సమాచారం ఇవ్వడంపై కర్నూలు బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసినంది. అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్, ప్రసాద్ హైకోర్టు బెంచ్ కమిటీ నాయకులు కపిలేశ్వరయ్య, వై. జయరాజ్, కె.ఓంకార్, కె.రంగనాథ్, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు దాశెట్టి శ్రీనివాసులు, జె.జగదీష్, బార్ కౌన్సిల్ మెంబర్ పి.రవి గువేరా, సుమన రాణి పి.దస్తగిరి, విక్రమ్ సింగ్, నిత్యజీవన్ రాజ్, తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. 2005 జూన్ నుండి బ్రాంచ్ విధులు ప్రారంభం అయ్యేవిధంగా ఏర్పాటు చేయాలని, పేదలకు న్యాయం జరిగే న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కై ఉద్యమాలు

విశాలాంధ్ర - ఆలూరు: ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 6 నుంచి 9 వరకు శ్రీకాకుళంలో జరిగే మహాసభలకు చర్చ వేదిక కానున్నదని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించి నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు పోస్టర్లను ఆలూరులోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ జిల్లా నాయ కులు లక్ష్మణ్, సురేష్, సుధాకర్, వీరేంద్ర, శివ, ధను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో చురుగ్గా పారిశుద్ధ పనులు

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని మార్ల మడకి, ముద్దట మాగిలో శుక్రవారం సర్పంచ్ ఎంకప్ప ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులను చేపట్టారు. సర్పంచ్ ఎంకప్ప మాట్లాడుతూ గ్రామంలోని డ్రైనేజీల్లో నిండిపోయిన పారిశుద్ధ్యాన్ని ఎత్తివేసామని, దోమల నివారణకు ఫాగింగ్ చేశామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్యం లోపించకుండా రెండు గ్రామాల్లో సున్నం చల్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు రమేష్, గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

పేదలు నివాసం ఉంటున్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: పేదలు నివాసముంటున్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి ఎస్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ప్రతినిధి బృందం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్బంధించి మేజర్ గ్రామ పంచాయతీ ఇన్చార్జి ఈవో నరసింహులుకుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 ఏళ్ల కిందట సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. పేదలు నివాసం ఉంటున్న కాలనీలు వీకే ఆదినారాయణ రెడ్డి నగర్, పార్వతి కొండ కొట్టాల కాలనీ, దిద్ది చేను కొట్టాల కాలనీలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నివాస ప్రాంతాలు లేనిచోట సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టి, పేద ప్రజలు నివసిస్తున్న కాలనీల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా పేదల కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, సురేంద్ర కుమార్, తిమ్మయ్య, కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు నెట్టి కంటయ్య, రంగన్న, సుంకన్న, ఉపేంద్ర, నాగేంద్ర, రవి, సరస్వతి, జానకి, రామాంజనమ్మ, అనురాధ, సుహాసిని, మాబీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

విశాలాంధ్ర -కర్నూలు సీటీ: నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం వెంకటరమణ కాలనీ, వీనస్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పలు పారిశుద్ధ్య సమస్యల ప్రదేశాలను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకన్నా ముందు పాతబస్తీలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, ఖడక్‌పూర కాలనీల్లో పారిశుద్ధ్య పనులను, వెంకటరమణ కాలనీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి పంప్‌హౌస్ నందు సిసి డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తొలి ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనకు ఇస్తున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రజా ఫిర్యాదుల అభ్యర్థనల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుద్ధ్య పనులను నిర్వహించడానికి, ప్రజల సహకారం సైతం అవసరమన్నారు. కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ఏఈలు నాగజ్యోతి, మనోజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారథ్యంలో హుటాహుటిన చర్యలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని కుప్పగల్లు ఎస్ఎస్ ట్యాంకు నుంచి ఇస్వీ గ్రామానికి వెళ్లే ప్రధాన నీటి పైపులైన్ లీకేజీ కావడంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గురువారం సీపీఐ(ఎం) నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి దృష్టికి వాట్సాప్ ద్వారా తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోవడం అత్యవసరమని గుర్తించి, సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే స్పందించిన అధికారులు హుటాహుటిన మరమ్మతు పనులను ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రానికి పైపులైన్ మరమ్మతులు పూర్తి చేసి నీటి విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ పరిష్కారానికి ఎమ్మెల్యే, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించడం గ్రామస్తుల్లో సంతోషాన్ని కలిగించింది.

క్వింటాల్‌కు రూ.18 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: శుక్రవారం నన్నూరు గ్రామం సమీపంలో ఉన్న పొగాకు అలయన్స్ కంపెనీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత సంవత్సరం పొగాకు కంపెనీలు రైతులకు ఆశ చూపి పొగాకు పంట వేస్తే లక్షలాది రూపాయలు ఆదాయం వస్తుందని నమ్మబలికి క్వింటాల్‌కు 16 నుండి 18 వేలు ఇస్తామని అగ్రిమెంట్ చేసుకుని, ఇప్పుడు రైతులకు నష్టదాయకం కలిగించే విధంగా చర్యలు చేపట్టడం దారుణమని విమర్శించారు.

పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఎ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియంలో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలుపై మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డితో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసీడీఎస్ సీడీపీఓ, సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 1975వ సంవత్సరము నుండి ఐసీడీఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే పోషకాహారం నాణ్యతగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వీధి బాలల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: వీధి బాలల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కర్నూలు అర్బన్ తహశీల్దార్ ఈ. వెంకట లక్ష్మి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఎం.శివరామచంద్ర రావు, మహిళ పోలీస్ ఎస్ఐ రమణా రావు, సీడబ్ల్యూసీ మెంబర్ వెంకట రాముడు వారి ఆధ్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో బృందంగా వెళ్ళి కొత్త బస్టాండ్, పాతబస్టాండ్, రాజ్ విహార్, రైల్వే స్టేషన్, చిల్డ్రన్ పార్క్, భూపాల్ కాంప్లెక్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు.

ప్రజా సమస్యలను తీర్చండి

విశాలాంధ్ర - హొళగుంద: కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ని ప్రజా సమస్యలు తీర్చాలని టీడీపీ నాయకుడు బక్కోడి వీరేష్ మాజీ మంత్రి శ్రీరాములు దృష్టికి తీసుకువెళ్లారు. బళ్లారిలో శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి రోడ్డు, రవాణా, వైద్య, విద్యా సదుపాయాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకో వెళ్లాలని కోరారు. హెలగుందకు కేఎస్ఆర్టీసీ బస్సులు నడపాలని, కళాకారులను గుర్తించి గౌరవ వేతనం మంజూరు చేయాలని వేశారు. శ్రీరాములు మాట్లాడుతూ సరిహద్దు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

విశాలాంధ్ర - కోసిగి : ఇళ్ల స్థలాలపై చంద్రబాబు ప్రభుత్వం హామీలు నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి గోపాల్ అన్నారు. పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్ల ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలి. సీపీఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు లక్ష స్థలాల అర్హుల జాబితా, పంపిణీపై తక్షణం దృష్టి సారించాలన్నారు. స్థలాల విషమంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. అధ్యక్షుడు ప్రకాష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్, మండల నాయకులు హరి, సన్నీ, రైతు సంఘం కార్యదర్శి మూకప్ప, డీహెచ్‌పీఎస్, మండల కార్యదర్శి ఓంకార్ స్వామి, పరుశురాం, సీపీఐ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - సి.బెలగల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న అర్హులైన బీసీలు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజెమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ బీసీ కులాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 7 లోపు సంబంధిత పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

క్లస్టర్ యూనివర్సిటీ కాన్వకేషన్ వాయిదా

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఫిబ్రవరి 8న జరగవలసిన క్లస్టర్ యూనివర్సిటీ కాన్వకేషన్ వాయిదా వేసినట్లు గవర్నర్ ఆఫీస్ నుండి ఆదేశాలు అందాయని ఉపకులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ తెలిపారు. కాన్వకేషన్ ఎప్పుడు నిర్వహించేది గవర్నర్ నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత తెలియజేస్తామన్నారు. కాన్వకేషన్‌కి దరఖాస్తు చేసిన యూజీ, పీజీ విద్యార్థులకు తదుపరి కాన్వకేషన్ నిర్వహించే తేదీ ఈమెయిల్, ఫోన్‌ల ద్వారా ముందుగానే తెలుపుతున్నట్లు వీసీ ఆచార్య, డివిఆర్ సాయి, గోపాల్ తెలిపారు.

మార్కండేయ స్వామి ఆలయంలో కలశ పూజలు

విశాలాంధ్ర - కోసిగి : మండల కేంద్రం కోసిగిలోని పద్మశాలి కుల బంధువులు ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి గోపుర శిఖర ముఖద్వారా శిఖర కలశ స్థాపన పూజలు రెండవ రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఆదోనికి చెందిన వేద పండితులు గురుదాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో గోపుర కలశాలను వేద మంత్రోచ్చారణల మధ్య జలదివాస పూజలు చేపట్టారు. ప్రధాన దేవత సహిత మహాస్థాపనం, మామ సుందర్శన హెూమం లక్ష్మీ హెూమాలు నిర్వహించారు.

కర్నూలులో హైకోర్టు బేంచ్

భవనాల కోసం వేట

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బేంచ్ ఏర్పాటుకు అడుగులు వేస్తుంది. హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం భవనాలు చూడాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు అందాయి. దీంతో హైకోర్టు బేంచ్‌కు ఏర్పాటుకు భవనాల కోసం వేట ప్రారంభించారు. హైకోర్టు ఏర్పాటు చేస్తే 15 మంది న్యాయవాదులు, కోర్టు ఏర్పాటుకు, సిబ్బంది నివాస గృహాలు, న్యాయవాదుల నివాసగృహాల కోసం భవనాల కోసం వేట ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి న్యాయరాజదాని చేస్తామని ప్రకటించారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరుజిల్లాల పెద్దఎత్తున యువతను తరలించి రాయలసీమ గర్జన ఏర్పాటు చేసి మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కర్నూలులో న్యాయ రాజదాని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అప్పటి ఆర్థిక మంత్రి బుగ్గనరాజేంద్రనాద్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి, కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టుపై హైకోర్టు నిర్మిస్తామని, 10 కిలోమీటర్ల దూరం ఈ భవనం కనిపించేలా నిర్మాస్తామని ప్రకటించారు. కానీ న్యాయరాజధాని, హైకోర్టుపై ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. అంతకు ముందు హైకోర్టు వస్తుందని ఆశించిన న్యాయవాధులు జగన్‌హన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయడంలో తీవ్రంగా విఫలం కావడంతో 2024 ఎన్నికలలో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలోనే ఇచ్చిన హామీ అమలు చేసిందని, గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందంటున్నారు. ఏది ఏమైనా కర్నూలులో హైకోర్టు బేంచ్ కర్నూలు జిల్లా వాసులు చిరకాల స్వప్నం కావడంతో ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోడుమూరులో వాల్మీకి ఉద్యోగుల సమావేశం

విశాలాంధ్ర - కోడుమూరు : జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న మండల స్థాయిలోని వాల్మీకి ఉద్యోగుల సమావేశం కోడుమూరులో నిర్వహిస్తున్నట్లు వాల్మీకి ఉద్యోగుల సంఘం సభ్యులు, కార్య నిర్వాహకులు ఎం.నీలకంతం, తిరుమలనాయుడులు తెలిపారు. పట్టణంలోని సంత మార్కెట్ దగ్గర ఉన్న విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో వాల్మీకి ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 2న జరిగే సమావేశంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష తోపాటు భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలపై పలు అంశాలతో చర్చిస్తామన్నారు. ప్రధానంగా వాల్మీకి జాతి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. నిరక్షరాస్యులైన, అక్షరాస్యులైన వాల్మీకి జాతి ప్రజల సంక్షేమంపై విస్తారంగా అవగాహన కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. నిస్వార్ధంగా జాతి అభివృద్ధికి పాటుపడే నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి, వాళ్లకి అన్ని విధాలుగా అండదండగా నిలబడుట వంటి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించే విధంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. వాల్మీకి జాతి అభివృద్ధికై ఐక్య ఉద్యమాలు చేసే అజెండాతో మండలంలోని వాల్మీకి ఉద్యోగులతో పాటు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులందరు హాజరుకావాలని కోరారు.

ఓమ్ని హాస్పటల్‌లో రోగుల మృతిపట్ల సమగ్ర విచారణ జరిపించాలిలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ఓమ్ని హాస్పిటల్‌లో సర్జరీలు చేయించుకున్న వ్యాధిగ్రస్తులు సర్జరీలు వికటించి వరుసగా మరణాలు జరుగుతున్నాయని, రోగుల మరణాల పట్ల సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు. హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి కళకు శుక్రవారం ఉదయం జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ ఓమ్ని హాస్పిటల్‌లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న పేషెంట్లు వైద్యుల నిర్లక్ష్యం వలన సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువై తిరిగి ఓమ్ని హాస్పిటల్‌కి వైద్యం కోసం వస్తే సర్జరీ చేసిన డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ఇప్పటికీ అనేకమంది వ్యాధిగ్రస్తులు మృతి చెందడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఓమ్ని హాస్పిటల్ ను ప్రజల ప్రాణాలు కాపాడదానికి ఏర్పాటు చేశారా లేదా వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలు తీయడానికి ఏర్పాటు చేశారా అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఓమ్ని హాస్పిటల్‌లో అర్హత కలిగిన వైద్యులే సర్జరీలు చేస్తున్నారా? లేదా ఇతరులతో సర్జరీలు చేస్తున్నారా అనే అనుమానాలు ఉన్నాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఓమ్ని హాస్పిటల్‌లో జరుగుతున్న మరణాల పట్ల నిర్లక్ష్యం విడనాడి సంఘటనలు జరిగినప్పుడు స్పందించడం కాకుండా సర్జరీ చేసిన డాక్టర్లు హాస్పిటల్లో అందుబాటులో ఉంటున్నారా? లేదా అనే విషయాలపైన సమగ్ర విచారణ జరిపించి, హాస్పిటల్ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అఖిల్, రామంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 01, ఫిబ్రవరి 2025

విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని నగరపాలక కమిషనర్, నోడల్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ హైస్కూల్, మామిదాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కమిషనర్ పరిశీలించి, నమోదు ప్రక్రియను ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ఉపసంహరణలో భాగం గా, విద్యార్థుల సంఖ్య బట్టి పాఠశాలల క్లస్టర్లుగా వర్గీకరణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కర్నూలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను 10 క్లస్టర్లుగా విభజించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్లస్టర్‌కి ఒక ప్రధానోపాధ్యాయులు ఉంటారని, వారిపై ఎంఈఓలు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ-2 విజయకుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బాల్య వివాహాల నిర్మూలనతో సమాజాన్ని కాపాడుకోవాలని, అన్ని శాఖలు బాల్య వివాహాలు అరికట్టడానికి సమన్వయంతో పని చేయాలని మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ ఎ.సూర్య కుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, మండల విద్యా శాఖాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలనపై మహిళా,శిశు, వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సెక్రటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ఒక్క మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, గ్రామ పెద్దలు అందరూ సమిష్టిగా, సమన్వయంతో పని చేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. పెళ్లి పీటల మీద ఆపడం కాదని, అంతవరకు రాకుండా చూడాలన్నారు. చిన్న వయసులో పెళ్లి చేయాలన్న ఆలోచన రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 18 ఏళ్లలోపు బాలికలను ఇబ్బంది పెడితే, పోక్సో కేసు నమోదై, అబ్బాయిల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలని, వారికి కావాల్సిన నైపుణ్యాలను నేర్పించాలన్నారు. వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదోని, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, మంత్రాలయం, సి.బెళగల్ మండలాలను హై రిస్క్ మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ మండలాలలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అనంతరం కిషోరి బాలిక స్వేచ్ఛకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి రోహిణి, యూనిసెఫ్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఐసీడీఎస్ పీడీ నిర్మల, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్య అధికారులు, అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పరిష్కారం కోసం యమ ధర్మరాజు.. చిత్రగుప్తుడొచ్చారు

విశాలాంధ్ర- ఆదోని క్రైం: ఆదోనిలో నెలకొన్న ట్రాఫిక్ పరిష్కారం కోసం పోలీసులు యమధర్మరాజు, చిత్రగుప్తుడులను పిలిచారు. జాతీయ రహదారి భద్రత మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ నుండి కోట్ల సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా భీమా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో ప్లకార్డులు ప్రదర్శించి యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా డీఎస్పీ హేమలత మాట్లాడుతూ ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండ హెల్మేట్ ధరించి, వాహనం పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ ఖచ్చితంగా కలిగి వుండాలని, మైనర్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రజలందరూ సహకరించాలని, ట్రాఫిక్‌పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ట్రాఫిక్ సీఐ గంటాసుబ్బారావు, సీఐ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి ఐదు లక్షలు పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫారూఖ్ నందమూరి నగర్ ఎస్సార్ నగర్‌లో భూమి పూజ కార్యక్రమంలో ఒక కోటి ఐదు లక్షలు మొదటి విడతగా విడుదల చేయగా శుక్రవారం 38 వార్డ్ వైయస్సార్ నగర్‌లో రోడ్లు, డ్రైన్లుపనులు మొదలు పెట్టారు. రోడ్లు, డ్రైనేజీలు పనుల కోసం వైఎస్సార్ నగర్ నందమూరి నగర్‌లో ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండి ఫిరోజ్ కృషితో పట్టుదలతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇన్చార్జి దేరెడ్డి శివనాగిరెడ్డి, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేల్పనూరు పీహెచ్‌సీ తనిఖీ

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని వేల్పనూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాశాఖ అధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎం హెచ్‌ఓ పీహెచ్సీ అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, కోల్డ్ చేయిన్ రిజిస్టర్ చూసి వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో డాక్టర్ జహీర్వలి ఫీల్డ్ విజిట్‌గా గుంతకందాల గ్రామంలో ఉన్నారు. ఆసుపత్రి నందు డెలివరీస్ మెరుగుపరచాలని ఎల్సీడీసీ సర్వే, ఎన్సీడీసీడీ సర్వే, ఆర్ బీఎస్‌కే, డ్రై డే, ఫ్రైడే పిఎంజెవై కార్డ్స్ పై అన్ని వివరాలను అడిగి ఆరా తీశారు. వైద్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. డాక్టర్ ప్రణీత్, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్, స్టాఫ్ నర్స్ అనిత, ఎంపీహెచ్‌ఏ రామాంజనేయులు మిగతా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష డప్పులు, వేల గొంతుకల సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - వెలుగోడు: హైదరాబాదులో ఫిబ్రవరి 7తారీఖున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లక్షల డప్పులు, వేల గొంతుల భారీ సాంస్కృతిక ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అన్నారు. వెలుగోడు మండలంలో ఉన్న మాదిగ జాతి ప్రజలకు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ అధ్యక్షతన జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల.దరగయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బుజ్జి మాదిగ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజు మాదిగలు పాల్గొని ప్రచారం నిర్వహించారు. తరువాత వెలుగోడు ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నవీన్ మాదిగ, అధికార ప్రతినిదిగా టి.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కే భాస్కర్ ఉపాధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి.ఏసేపు, సహాయ కార్యదర్శి, వి.వెంకటరమణ, ప్రచార కార్యదర్శి, బాల రంగస్వామి, కోశాధికారి, పి.మదిలేటి, 6మంది కార్యవర్గ సభ్యులను జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ ఎన్నుకున్నారు.

ధర్నాను జయప్రదం చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఎన్నికల హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ఈ నెల మూడో తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురామ్మూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని షికారి పేటలో ఇళ్ల స్థలాల కొరకు ప్రజలచే దరఖాస్తులు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇళ్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ప్రభుత్వం మంజూరు చేయాలని లేదంటే పేద ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వైసీపీ చేసిన తప్పిదాలు చేయకుండా పేద ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని కోరారు.

అట్లాటిక్స్ యూనివర్సిటీ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి బి.శ్రీనివాసులు ఎంపిక అవడంపట్ల వర్సిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టీకే నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 2వ తేదీన మంగళగిరిలో జరగబోయే 7వ ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్ శ్రీనివాసులు పాల్గొనను న్నాడు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్‌టీకే నాయక్ శ్రీనివాసులను అభినందించి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి విద్యార్థికి అయ్యే ఖర్చునంతా యూనివర్సిటీ భరిస్తుందని వీసీ తెలిపారు. వర్సిటీ ప్రతిష్ఠను ఇనుమడింప చేసే విధంగా బంగారు పతకంతో తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య వీవీ సుందరానంద్‌తోపాటు యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ శివ కిషోర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పని చేయాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి వెళ్లే ఉపాధి కూలీలు కచ్చితంగా కొలతల ప్రకారం పని చేస్తే రూ.300 కూలి వస్తుందని, ఎమ్మిగనూరు క్లస్టర్ ఏపీడీ అల్లిపీరా అన్నారు. గ్రామాల్లో 50 మంది ఒక శ్రమశక్తి సంఘంగా ఏర్పడి, అందులోనే ఒకరిని మేటిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పనిచేసే దగ్గర హాజరు విషయంలో చాలా మార్పులు వచ్చాయని, పనికి వచ్చే వారికి మాత్రమే హాజర్ వేసే విధంగా రావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనికి వెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం ఉపాధి కూలీలతో ఏపీడీ మాట్లాడుతూ ఏ ఒక్కరు వలసలకు వెళ్లకుండా గ్రామాల్లో జరిగే ఉపాధి పనులకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏపీఓ రామన్న, జేఈ రంగస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటిలు, ఆర్టికల్చర్ సూపర్వైజర్, సిటీఏలు పాల్గొనడం జరిగింది.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రి ఏడీ రమేష్ బాబు పదవీ విరమణ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు శుక్రవారం పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ కె.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమేష్ బాబు తన శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగా క్షేమంగా ఉండాలని ఆయన అభిలాషించారు. పదవి విరమణ సన్మాన గ్రహీత అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమం వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర రావు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, ఆసుపత్రి ఏఓ శ్రీనివాస్, అకౌంటెంట్స్ లతీఫ్ బేగ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామం కోసం సహకరించండి

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద పంచాయతీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చలవది రంగమ్మ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సిబ్బంది ద్వారా పారిశుద్ధ పనులను చేపట్టారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్లకు వేయకుండా ఇంటి వద్ద ఉంచుకుంటే పంచాయతీ వాహనం ఇంటి ముంగిటకు వచ్చి తీసుకువెళుతుందని తెలిపారు. గ్రామంలో దోమల బెడద అధికంగా ఉండడం వల్ల దోమల నివారణకు ఫాగింగ్ చేశామని అన్నారు. ఏడో తేదీ జరిగే సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా తేరు వీధిలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించామని, ముళ్ళకంపను తొలగించామన్నారు. ప్రజలందరూ స్వచ్ఛ గ్రామం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫాగింగ్ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పంప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపట్ల అవగాహన

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రహదారి భద్రతా నియమాలపట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ ఆచార్య ఎన్‌టీకే నాయక్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2025 సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ సెమినార్ హాలులో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన అవగాహనా కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి నెలంతా నిర్వహిస్తున్నాయన్నారు. అందులో భాగంగా వర్సిటీలో అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆచార్య ఎన్‌టీకే నాయక్ అభినందించారు. రహదారి ప్రమాదాల్లో మరణిస్తున్నవారిలో అధికశాతం యువతేనన్న విషయాన్ని గమనించుకొని ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.సరేష్ రహదారి భద్రతకు సంబంధించి విద్యార్థులకు వివిధ సూచనలు చేశారు. ఆధునిక వాహనాలు వేగవంతమైన ప్రయాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా అపాయం తప్పదన్నారు. చిన్నచిన్న పొరపాట్లుకూడా ప్రాణాపాయానికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. వర్సిటీ క్యాంపస్లోకూడా విద్యార్థులు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని వర్సిటీ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య సీవీ కృష్ణారెడ్డి సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు నిపుణుల సూచనలను ప్రతిఒక్కరూ పాటించాలని వర్సిటీ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహులు పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం ఏవిధంగా రహదారి ప్రమాదాలకు కారణమవుతుందో వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.హరిప్రసాదరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డితోపాటు విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధకవిద్యార్థులు, వివిధ విభాగాల అధ్యాపకులు, ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రజల చేతుల్లో పాలన ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశం

విశ్లాంఛ్రి - పెద్దకడబూరు : జుఖ్యజుంర్వతి చంఢ్రఖాబు నాజుడు, జుంర్వతి నార్హాోకేఔ ఖాబు ఆర్వ్యర్ధ్రో ఏప్ఠో ఈుపరిపరిదీలూ విదీాుం ప్రపచానికే ఆర్వ్యాడ్డ్గా జురుతోందని వీన్‌అెకేఆ చీయుచులు ఖోగ్గుల తిక్కాన్ను చీన్నారు. శ్బుకోరం పెద్ద కడబూర్లో ఆజీూ ఫ్ఃకూలతో జూట్లాడుతూ న్యాటర్‌ర్రోట్టుయ గజుర్బాన్ష ప్రదోరంబించిు ుపథ్యర్దో ఆజీూ దీవీం చంర్వదఖాబు నాజీుడిక్బు, జుంర్వతి నార్హ్వోకేఔకు ప్రత్యేక కృతజోతలు త్రలిదీరు. గతర్దో ప్రజల జుర్ద్దకే దీలూ త్రచ్చాజుని గొప్పలు చ్పుకుర్బాన్ష్ఞటీపీ నాజీకులు చ్పిన్న ఈజుంన్యాయి హైతం పరిర్కిరించ;క దీఅజీూరన్నారు. ప్రజల ఈజుంన్యల కోదం కార్యాలజీల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిూ ప్రవేశాూజాం ఏమి;దన్నారు. ప్రజల వీదుర్కొంటున్న కష్టాలపై వీన్ని చీంశ్లు టీడీపీ జీుజు నాజీకుడు నార్హ్వోకేఔ జీుజుగళ్ళం దీదజోత్రత ద్వారా త్రలిశ్లజీని, వియుత్న త్రోచస ఇగజుర్బాన్ష =జుకుదూలని జుంర్వతి నార్హ్వోకేఔ కోరికర్మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని చీజుంలకు ప్రకారం చుట్టుందన్నారు. ధ్శ్వర్దోస తొలిఖారిగా జ్ఞాంట్బూర్టుయ గజుర్బాన్ష =జుకొచ్చిరు ఏపి కూటమి ప్రభుత్వర్దో జుఖ్యజుంర్వతి చంర్వదఖాబు, డిప్యూటీ దీవీం పవున్ కళ్యాణ్ నాజీకత్వర్దో జుంర్వతి నార్హ్వోకేఔ త్రోచుతో ఈ విదీాుం ద్వారా ప్రజల ఈజుంన్యలు త్వరగా పరిజార్తాజుబుతాజీన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రజలందరికీ ఉపయోగపడే మున్సిపల్ సమావేశానికి ప్రతి ఒక కౌన్సిలర్ హాజరు కావాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ రామలింగారెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కౌన్సిలర్లు సమావేశాలకు హాజరు కావాలన్నారు. కౌన్సిలర్లకు ఏమైనా సమస్యలు ఉంటే తమతో చెప్పుకుంటే సంబంధిత మంత్రులతో మాట్లాడి ప్రజలెవరు ఇబ్బందులు పడకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశాలకు హాజరు కానీ కౌన్సిలర్లకు నోటీసులు ఇవ్వాలని కమిషనర్ కిషోర్‌ను ఆదేశించారు. టిడ్కో గృహాల్లో కూడా కొన్ని గృహాలు మిగిలి ఉన్నాయని వాటిని ప్రజలకు చేరవేసేలాగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, అర్హులైన వారు ఈ లోన్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కు ఏర్పాటుతో పాటు డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను చేపట్టే విషయమై ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. పట్టణంలో ఐదు రోజుల పాటు జరిగే లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాల సందర్భంగా స్వామి తెలుపులు ఉన్న వీధులలో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వామి వారి పల్లకి రాక విషయం గురించి అహోబిలం మఠం తమకు వినతిపత్రం ఇచ్చారన్నారు. పారు వేట సందర్భంగా ఏర్పాట్లు చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.అలాగే పందుల, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-అవుకు : ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ తల్లం సుబ్బ నాగభూషణంలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయినా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈరోజు తూర్పుగోదావరి జిల్లాలోని పెనుగొండ వాసవి మాత క్షేత్రంలో అధికారికంగా నిర్వహిస్తున్న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తల్లం నాగేంద్ర కుమార్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జూటూరు రాజ్యలక్ష్మి, సన్నిధి చంద్రుడు, పెండేకంటి సాయిప్రసాద్, అలువాల మద్దిలేటి స్వామి, జీవీ సుబ్రహ్మణ్యం, జూటూరు వెంకట సత్యనారాయణ, మేడం రవిశంకర్,మల్లెల సునీల్, మల్లెల బాబి, తాలేపల్లి రాజేష్, రావూరు ప్రసాద్, రావూరి రామయ్య, తల్లం మనోజ్, మల్లెల సతీష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మహానంది: వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం మహానంది ఆర్యవైశ్య అన్న దాన సత్రంలో నిర్వహించరు మహానంది గ్రామ ఆర్య వైశ్య మహిళలు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వాసవి మాతకు అభిషేకం మంగళహారితి దీప అలంకరణ ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. కార్యక్రమం సత్రం కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం పురస్కరించుకుని ఆత్మకూరు పట్టంలోని ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దర్శించుకున్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి పెద్దలకు ఎమ్మెల్యే, ఆర్యవైశ్య తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చాగలమర్రి: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి పతాకావిష్కరణ, నవగ్రహ జపం,హెూమం, పూర్ణాహుతి, మహామంగళహారతి, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లెలో ఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక శ్రీవాసవి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారిచేయడంతో ప్రభుత్వం తరపున రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి ఇందిరా రెడ్డి పట్టణంలోని కొండపేట అమ్మవారిశాలకు వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, కాసుల జంగం శెట్టి, శ్రీనివాస సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, బిచ్చు భాస్కర్, పి.మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య నాయకులు, ముఖ్య అతిథులు అన్నారపు శేషిరెడ్డి వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.